క్లుప్తంగా

కారు బోల్తా

– దంపతులకు స్వల్పగాయాలు



చంద్రగిరి: కారు బోల్తాపడి దంపతులు స్వల్ప గాయాలతో బయటపడిన ఘటన పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి అగరాల సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. తిరుపతిలోని ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ శిరీష మంగళవారం తన భర్త సుబ్రమణ్యంతో కలసి కారులో తిరువణ్ణామలైకు వెళ్లారు. బుధవారం ఉదయం తిరుగు ప్రయాణంలో అగరాల వద్ద వస్తున్న క్రమంలో కారు నడుపుతున్న సుబ్రమణ్యం నిద్రలోకి జారుకున్నాడు. దీంతో కారు రహదారి నుంచి సర్వీసు రోడ్డులోకి వెళ్లి పల్టీలు కొట్టుకుంటూ పంటపొలాల్లోకి దూసుకెళ్లింది. అయితే ఈ ప్రమాదంలో కారులోని ఎయిర్ బెలూన్ తెరుచుకోవడంతో దంపతులిద్దరూ స్వల్పగాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

నమూనా పరీక్షతో రాణింపు

తిరుపతి ఎడ్యుకేషన్ : అసలైన పాలిసెట్ ప్రవేశ పరీక్షలో రాణించేందుకు నమూనా పరీక్ష దోహదపడుతుందని తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి తెలిపారు. ఆ కళాశాలలో ఈ నెల 1 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించిన పాలిసెట్ ఉచిత శిక్షణ తరగతులకు 241 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి బుధవారం పాలిసెట్ నమూనా పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అసలైన పరీక్షకు అనుగుణంగా నమూనా పరీక్ష నిర్వహించామని, తద్వారా సమయపాలన, వెనుకబడ్డ అంశాలు తదితర వాటిని సరిదిద్దుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

కరాటేతో ఆత్మరక్షణ

తిరుపతి కల్చరల్: శారీరక దృఢత్వానికి, ఆరోగ్యం, ఆత్మరక్షణకు చక్కటి దిక్సూచి కరాటే అని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతోపాటు కరాటే నేర్పించి వారిని మనోస్థైర్యం కలిగిన ఆరోగ్యవంతులుగా తీర్చిద్దాలని ప్రముఖ సినీ నటుడు సుమన్ పిలుపు నిచ్చారు. ప్రపంచ కరాటే ఫెడరేషన్ 4వ డాన్ బ్లాక్ బెల్టర్ ఎండీ.జాజుద్దీన్ బాబు ఆధ్వర్యంలో పద్మావతి పురంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిరా చోటో కాన్ ఇన్ ఇండియా కరాటే శిక్షణా కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. కరాటే శిక్షణా కేంద్రం సభ్యుడు ఎం.కుమార్ షణ్ముగం, డాక్టర్ నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

సర్కారు బడి.. చదువులమ్మ ఒడి

- తిరుపతి జిల్లాలోని ఎర్రావారిపాళెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 261 మంది విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలు రాశారు. ఇందులో 256 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి డివిజన్‌లో 211 మంది, రెండో డివిజన్‌లో 38, మూడవ డివిజన్‌లో ఏడుగురు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ మండలంలో గత ఏడాది 74.57 శాతం ఫలితాలు రాగా, ప్రస్తుతం 98.08 శాతం ఫలితాలు వచ్చాయి.
- చిత్తూరు జిల్లాలోని ఎస్‌ఆర్‌పురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పది పరీక్షల్లో రాణించారు. ఈ మండలంలోని ప్రభుత్వ బడుల నుంచి 327 మంది పరీక్షలకు హాజరయ్యారు. 324 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో మొదటి డివిజన్‌లో 311 మంది, రెండో డివిజన్‌లో 9 మంది, రెండో డివిజన్‌లో నలుగురు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ మండలంలో 99.08 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

- సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు
- నూతన సంస్కరణలతో ఉత్తమ ఫలితాలు
- కార్పొరేట్‌కు దీటుగా విద్యార్థుల ప్రతిభ
- తిరుపతి జిల్లాలో 9,752 మందికి ఫస్ట్ క్లాస్
- చిత్తూరు జిల్లాలో 15,465 మందికి ప్రథమశ్రేణి



588 మార్కులు సాధించిన చిత్తూరు జిల్లా కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, తల్లిదండ్రులను సత్కరిస్తున్న టీచర్లు

చిత్తూరు కలెక్టరేట్ : సర్కారు బడుల్లో విద్యార్థుల ప్రతిభ పదోతరగతి పరీక్షల్లో నిరూపితమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన విప్లవాత్మకమైన సంస్కరణలు ఉత్తమ ఫలితాలకు దోహదం చేశాయి. ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానా కారణంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సత్ఫలితాలు వచ్చాయి. రెండు జిల్లాల్లో నమోదైన ఫలితాలు విద్యార్థుల సమర్థతకు అద్దం పడుతోంది. కార్పొరేట్, ప్రైవేట్ బడుల్లో చదువుతున్న విద్యార్థులకంటే సర్కారు బడుల్లో చదివిన వారు చక్కటి మార్కులు సాధించారు.

ప్రైవేట్‌కు దీటుగా..

చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల పిల్లలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించారు. జిల్లాలోని 31 మండలాల్లో ఎస్‌ఆర్‌పురం మండలంలో అత్యధికంగా 99.08 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆ తర్వాత గుడుపల్లె మండలంలో 99 శాతం, పూతలపట్టులో 98.86, తవణంపల్లె 98.79, రామకుప్పంలో 98.30 శాతం ఉత్తీర్ణులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మొదటి డివిజన్‌లో 15,465 మంది పాస్ అయ్యారు. చిత్తూరు మండలంలో అత్యధికంగా 2,459 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ సాధించడం విశేషం.

ఎర్రావారిపాళెంలో అత్యధిక ఉత్తీర్ణత

తిరుపతి జిల్లాలోని 34 మండలాలకు గాను ఎర్రావారి పాళెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణతను సాధించారు. ఆ మండలంలో 98.08 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే నాగలాపురంలో 95.45, కేవీబీ పురంలో 95.09, దక్కిలి లో 93.15, సత్యవేడులో 92.64, పిచ్చాటూరులో 92.06, రామచంద్రాపురంలో 91.64, బీఎన్ కండ్రిగలో 90.36 శాతం ఫలితాలు నమోదయ్యాయి. తిరుపతి అర్బన్‌లో అత్యధికంగా మొదటి డివిజన్‌లో 1,003 మంది పాస్ అయ్యారు.

పథకాలతో ప్రోత్సాహం

అమ్మ ఒడి, విద్యాకానుక, నాడు–నేడు, జగనన్న గోరుముద్ద, ట్యాబ్‌ల పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలతో సర్కారు బడుల్లోని విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించింది. పిల్లలను బడికి పంపుతున్న తల్లుల ఖాతాల్లో ఏటా అమ్మ ఒడి నగదు జమ చేసింది. నాడు–నేడు పేరుతో పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దింది. ఇంగ్లిష్ మీడియం తీసుకువచ్చింది. బోధనా విధానాలను అత్యుత్తమంగా అమలు చేసింది.

మేదరపల్లిలో టీడీపీ గల్లంతు



ఎర్రావారిపాళెం: పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీలో చేరిన 45 కుటుంబాలు

భాకరాపేట : చంద్రగిరి నియోజకవర్గం, ఎర్రావారిపాళెం మండలం, మేదరపల్లిలో టీడీపీ నుంచి 45 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎర్రావారిపాళెం మండలంలో బుధవారం తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనా దక్షత, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవాతత్వం, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అంకిత భావానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పీవీ.సుబ్రమణ్యం, కే.సుబ్రమణ్యం, ఆర్.సుబ్రమణ్యం, పీ.సుబ్రమణ్యం, భాస్కర్, భారతి, బాలసుబ్రమణ్యం, వెంకట్రామయ్య, శంకర్, చంద్ర, వెంకటరామయ్య, శివయ్య, సురేష్, రెడ్డెప్ప, రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, మునిరత్నం, పార్వతి, ఈశ్వరి, లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ తదితరులు ఉన్నారు. ఎంపీపీ ఊటూకూరి రెడ్డెమ్మ, జెడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపీటీసీ సునీల్, హేమంత్‌కిశోర్, పెద్దరెడ్డెప్పరెడ్డి, రాజారెడ్డి, కృష్ణమూర్తి, బాలకృష్ణ, సిద్ధరామిరెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, వెంకట్రామయ్య, రఘునాథ, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

మోదీ మేకప్..‘చింతా’ ప్యాకప్

వచ్చె.. వచ్చె ఏఎన్నార్ వచ్చె
వచ్చె.. వచ్చె ఎన్టీఆర్ వచ్చె
జనంలోకి మేకప్పు లేకుండా
వచ్చె.. వచ్చె మోదీ వచ్చె
రూ.20వేల మేకప్పు ఖర్చుతో
ఉన్నాయ్‌ఆధారాల్.. ఇదే నా సవాల్..

అంటూ తిరుపతి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ ప్రధాని మోదీ మేకప్పు మీద డిబేటు పెట్టె. అసలే ఎండలు భగభగమండుతున్నాయి. తిరుపతిలో అభ్యర్థులు ఎండల్లో చమటలు కక్కుతూ పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఎప్పుడూ వైట్ అండ్ వైట్ డ్రెస్‌లో ఉండే చింతామోహన్ ఎండలకు ధాటికి చమటలు కక్కుతూ డ్రెస్ రంగు మారిపోతుంటే ఆ కోపం ఎగస్పార్టీ వాళ్ల మీద చూపించా. బుధవారం టీవీలోళ్లు ఆయన ముందు మైకులు పెట్టేకాడికి ప్రధాని మోదీమీద బుస్స్‌స్సమని ఇంతెత్తున లేచారు. నాగేశ్వరరావు, ఎన్టీఆర్ ప్రజల్లో ఏ మేకప్ లేకుండా వచ్చేవాళ్లని, మాట్లాడేవారని, అయితే మోదీ మాత్రం ఈ వయస్సులో కూడా మేకప్పు లేనిదే ప్రజల్లోకి రావడం లేదని చిందులేశారు. పైగా మోదీ రోజూ అక్షరాల 20వేల రూపాయలు మేకప్ కోసమే ఖర్చు పెడుతున్నారు! దీనికి తనవద్ద ఆధారాలు కూడా ఉన్నాయంటూ చెప్పేసరికి అక్కడున్న ఆడోళ్లు నోరెళ్లబెట్టారు! ఓయమ్మా.. సినిమా హీరోయిన్లు కూడా ఇంత ఖర్చు పెట్టరు కదా!? అనే ధర్మ సందేహంతో ఎవరి ముఖంలో ఎంత మేకప్ ఉందో చూసుకున్నారు. అక్కడే ఓ యవ్వనవతి కుతూహలం కొద్దీ



తన సెల్లు తీసి కాలిక్యులేటర్‌లో లెక్కలేసింది. అక్కో! చింతా సారు చెప్పే లెక్క ప్రకారం నెలకు మోదీకి మేకప్‌కు ఆ..రు..ల..క్ష..ల.. రూపాయ లక్కా! అని గుడ్లు తేలేసింది. దీంతో ఆమె ముఖంపై ఉన్న మేకప్ అంతా చెరిగిపోయింది!

– తిరుపతి అలిపిరి

‘ఆరణి’ అఫిడవిట్ నమ్మడానికేనా?

- కన్న కొడుకుల ఊసే ఎత్తని శ్రీనివాసులు
- పైగా ఆస్తుల విలువ తగ్గించి చూపిన వైనం
- గత ఎన్నికల అఫిడవిట్‌కు భారీ వ్యత్యాసం
- ఎన్నికల సంఘాన్ని ఏమార్చడమే లక్ష్యమా?



చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలో రూ.94 లక్షలుగా పేర్కొన్న ఆరణి నివాసం

ఆస్తుల వివరాలు

పేరు	-	ఆరణి శ్రీనివాసులు
పార్టీ	-	జనసేన
విద్యార్హత	-	డిగ్రీ ఫెయిల్
చరాస్తి	-	రూ.20.51 కోట్లు
స్థిరాస్తి	-	రూ.61.41 కోట్లు
బంగారం, వెండి	-	3.350 కిలోలు
డైమండ్ ఆభరణాలు	-	167 గ్రాములు
ప్లాటినం ఆభరణాలు	-	101 గ్రాములు
అప్పులు	-	రూ.82.66 లక్షలు

చిత్తూరు అర్బన్/ చిత్తూరు కలెక్టరేట్: చిత్తూరు ఎమ్మెల్యే, ప్రస్తుత తిరుపతి అసెంబ్లీ జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారా..? ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావించిన అంశాల్లో ఉద్దేశపూర్వకంగా పలు విషయాలను దాచి ఉంచారా..? ఐదేళ్ల క్రితం ఉన్న ఆస్తుల్లో కొన్నింటిని ఇపుడు చూపించలేదా..? నాటి ఆస్తుల విలువ ఇపుడు ఏమాత్రం పెరగలేదా..? అనే ప్రశ్నలకు అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇది ఉద్దేశపూర్వకంగా ఎన్నికల సంఘాన్ని తప్పుదారి పట్టించడమేనని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరణి ఇచ్చిన అఫిడవిట్‌లో ప్రస్తావించిన పలు విషయాలు, ప్రస్తావించని అంశాలు పరిశీలిస్తే..

ఈసీని బురిడీ కొట్టించి

చిత్తూరుతో పోలిస్తే ఆరణి శ్రీనివాసులుకు కర్ణాటకలోనే ఆస్తులు ఎక్కువ. కర్ణాటకలోని కొడిహల్లిలో సర్వే.నం.7/3లో 89 సెంట్ల భూమి ఉన్నట్లు చూపించిన ఇతను 2019లో ఇచ్చిన ఎన్నికల అఫిడవిట్‌లో దాని విలువ రూ.4.09 కోట్లుగా చూపించాడు. కానీ ఇపుడు ఇచ్చిన అఫిడవిట్‌లో సైతం రూ.4.09 కోట్లుగానే చూపించడం ఈసీ చెవులో పువ్వులు పెట్టడమే. ఇక కన్నమంగళంలోని సర్వే.నం 162/03లో 6281 చ.అ స్థలం ఉన్నట్లు చూపించి, 2019లో దాని విలువ రూ.1.88 కోట్లుగా పేర్కొన్నారు. ఇపుడు కూడా దాని విలువ మారనట్లు అఫిడవిట్లో చూపించారు. చిత్తూరు నగరంలోని లక్ష్మీనగర్ కాలనీలో 3,960 చ.అ స్థలం, బంగ్లాను తలపించే ఆరణి నివాసం 2019లో రూ.40 లక్షలుగా, ఇపుడు రూ.94 లక్షలుగా చూపించారు. ప్రస్తుతం ఈ ఆస్తి మార్కెట్‌లో రూ.4 కోట్లకు పైగా పలుకుతోంది. అలాగే తిరుచానూరులోని సర్వే.నం–256/4లో 72 సెంట్ల భూమిని చూపించిన ఆరణి.. 2019లో దాని విలువ రూ.2.38 కోట్లుగా చూపించి, ఇపుడు రూ.1.50 కోట్లుగా చూపించారు. ప్రస్తుతం ఈ భూమి మార్కెట్ విలువ రూ.6 కోట్ల వరకు ఉంటుంది. ఇక తిరుపతి నగరంలోని దామినేడులోని సర్వే.నం 212–16ఏ 6.95 ఎకరాల భూమి విలువ 2019లో రూ.8.34 కోట్లు చూపిస్తే, ఇపుడు రూ.13.90 కోట్లుగా చూపించారు.

ప్రస్తావించని ఆస్తులు..

2019లో ఆరణి ఇచ్చిన అఫిడవిట్‌లో తనకు ఇద్దరు కుమారులున్నట్లు చూపించి, ఇపుడు వాళ్ల ఊసే ఎత్తలేదు. మరోవైపు చిత్తూరు నగరంలోని రామ్‌నగర్ కాలనీలోని 3,400 చ.అ ఉన్న ఐదు అంతస్తుల భవనం, చిత్తూరు ఉషానగర్ కాలనీలోని 14,400 చ.అ విస్తీర్ణం ఉన్న నాన్–అగ్రికల్చర్ భూములు, హైదరాబాద్ అమీర్‌పేటలో ఉన్న 7,100 చ.అ భవనం, చిత్తూరు ఇరువారంలో ఉన్న సర్వే.నం–250లోని 45 వేల అడుగుల వాణిజ్య స్థలం, అందులో నిర్మించిన 5 వేల అడుగుల కట్టడంపై ఎలాంటి ప్రస్తావన చేయలేదు. దీన్ని కావాలనే అఫిడవిట్‌లో దాచి ఉంచారా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆయిల్ ట్యాంకరును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

తిరుమల : తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ముందు వెళుతున్న ఆయిల్ ట్యాంకరును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బుధవారం జరిగిన ఈ ఘటనలో భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. తిరుపతి నుంచి తిరుమలకు కొందరు భక్తులు ఆర్టీసీ బస్సులో బయలుదేరారు. వీరి వాహనం మధ్యలో ఉండగా ఎదురుగా వెళుతున్న ఆయిల్ ట్యాంకరును అధిగమించబోయి ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న ఘాట్‌రోడ్డు భద్రతా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని





ప్రమాదంలో గాయపడిన భక్తులు

గాయపడిన వారిని అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించారు. అనంతరం బస్సును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

టీడీపీ నుంచి 200 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక



శ్రీకాళహస్తి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



చిన్నగొట్టిగల్లు : పార్టీలో చేరిన వారితో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

నాయుడుపేట టౌన్ : ప్రజాసంక్షేమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకునేందుకు అందరూ సన్నద్ధమవుతున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట చెందిన టీడీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు తిరుణామలై గౌతమ్(చిన్నా)తో పాటు 200 మంది యువత బుధవారం ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయకులు చదలవాడ కుమార్, పాపాడి చంద్రారెడ్డి, ధారారవి, పీ.రాము, ముస్లింమైనారిటీ నాయకులు రఫీ, నార్నే పాటి రవిశర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చట్టేవారిపాళెం వాసులు

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండలం, చట్టేవారిపాళెం పంచాయతీకి చెందిన టీడీపీకి చెందిన 8 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో మల్లికార్జున్, నాగరాజు, మురళి, దామోదరం, నాగరాజ, వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు. చట్టేవారిపాళెం డివిజన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీలో బీసీలంటే చిన్నచూపు

శ్రీకాళహస్తి: టీడీపీలో బీసీలంటే చిన్నచూపని ఆ పార్టీ నాయకులు పలువురు వాపోయారు. ఈ మేరకు చేమూరు నుంచి పుల్లయ్య, చంద్రయ్య, గంగలపూడి నుంచి పోలయ్య, కృష్ణ, అక్కుపల్లి కృష్ణ యాదవ్ టీడీపీని వీడి బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్రీనివాసయాదవ్, తిరునాలయాదవ్, వంశీ, గంగాయాదవ్, పాడి చంద్ర, జయరామ్‌యాదవ్, దయాకర్ యాదవ్, చిర్రి నాగేశ్వరరావుయాదవ్, శ్రీనుయాదవ్ పాల్గొన్నారు.

భారీగా చేరికలు

రేణిగుంట: రేణిగుంట మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా వలసల జోరందుకుంది. మండలంలోని వెదుళ్లచెరువుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఢిల్లీరెడ్డి, మిన్న.తిరుపాల్ శెట్టి, మేకల కృష్ణయ్య, అలాగే గుత్తివారిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మునిరాజారెడ్డి తన అనుచరులతో కలసి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రేణిగుంట పట్టణం 18వ వార్డు జ్యోతినగర్ పరిధిలో వార్డు సభ్యుడు ఇన్బనాథన్ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో బాల, కుమార్, రాఘవయ్య, మునిరత్నం, శంకర్, కృష్ణమూర్తి, శౌరి, ఇంద్ర, వాణి, స్టెల్లా, భారతి, మల్లిక, గాయత్రి తదితరులు ఉన్నారు. అలాగే ఎంపీటీసీ సుందరమూర్తి ఆధ్వర్యంలో పత్నీకులంకు చెందిన 50 మంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మునస్వామి, దాస్, జోసెఫ్, కేశవ, రాజా, రాజేష్, దిలీప్, ప్రకాష్, రాణి, రీనరోస్, యమున, సుగుణ తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వీరందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు.

కొటకొమ్మల వీధిలో ఘర్షణ వాతావరణం

తిరుపతి అర్బన్: ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి వైఎస్ఆర్ సీపీ పూర్తి సహకారం అందిస్తోంది. అయితే జనసేనకు చెందిన కొందరు భయాందోళన వాతావరణానికి ఆజ్యం పోస్తున్నట్లు నగరంలో చర్చసాగుతోంది. బుధవారం నగరంలోని కొటకొమ్మల వీధిలో వైఎస్ఆర్ సీపీకి చెందిన నేతలు, కార్యకర్తలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రచారం సాగిస్తున్నారు. అయితే జనసేనకు చెందిన నేతలు, కార్యకర్తలు అదేవీధిలో వారికి ఎదురుగా వెళ్లి... వాతావరణాన్ని వేడి ఎక్కించారు. పరిస్థితిని గుర్తించిన పోలీసులు ఇరువర్గాలకు ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యలను చకచకా చేపట్టారు. కొందరు జనసేన నేతలు భయాందోళన కలిగించేలా వ్యవహరించడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు.

తిరుపతి డివిజన్

క్లుప్తంగా

అన్నమాచార్యలో క్రీడా దినోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎస్వీయూ రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్, తిరుపతి ఎన్‌సీసీ రెజిమెంట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రకాష్‌కుమార్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మట్లాడుతూ బీటెక్ విద్యార్థులు సైన్యం, వైమానిక, నౌకాదళం వంటి దేశ రక్షణ సేవలలో ఆఫీసర్ కెరీర్‌ను ఒక ఛాయిస్‌గా ఎంపిక చేసుకోవాలని తెలిపారు. అన్నమాచార్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ గంగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని, ఆడుదాం ఆంధ్రా పోటీలలో శ్రీలేఖ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో పాల్గొని ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ నాదమునిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో టెక్నో కల్చరల్ ఫెస్ట్



కళాశాల కల్చరల్ ఫెస్ట్‌లో నృత్యం

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని ఎస్వీసీఈ కళాశాలలో గత రెండు రోజులుగా స్పార్క్–2024 పేరుతో జరుగుతున్న నేషనల్ టెక్నో కల్చరల్ ఫెస్ట్ బుధవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఇన్ఫ్యాంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ ఎస్.రాజశేఖరన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న రంగంలో రాణించాలంటే శ్రమను ఆయుధంగా చేసుకోవాలని సూచించారు. ఫెస్ట్ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన అవుట్ గోయింగ్ విద్యార్థులకు అవార్డులను అందజేశారు. కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సుధాకర్‌రెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ ఏ ప్రకాష్, సెక్రటరీ ఎ.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనలకు గుడ్‌బై



వైఎస్ఆర్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన యువతతో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

- భారీగా వైఎస్ఆర్ సీపీలో చేరిక
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే భూమన
- ఎన్నికల ప్రచారంలో జీవకోనలోనూ చేరికలు



జీవకోనలో టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ప్రజలను వంచించడానికి ఏర్పడిన టీడీపీ, జనసేనకు ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు గుడ్‌బై చెబుతున్నారు. తిరుపతి 36వ డివిజన్ గాలివీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి సమక్షంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు బుధవారం భారీగా వైఎస్ఆర్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో పేదలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలకు, తిరుపతిలో భూమన అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్ఆర్ సీపీలో చేరామని వారు తెలిపారు. అభినయ్‌రెడ్డి లాంటి మేధస్సు కలిగిన యువనాయకుడితో తిరుపతి మరింత అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందన్నారు. తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

జీవకోనలో...

తిరుపతి జీవకోనలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి సమక్షంలో టీడీపీకి చెందిన కీర్తిప్రసాద్, మీర్జావలి, గీత వైఎస్ఆర్ సీపీలో చేరారు. వారికి అభినయ్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, తమ్ముడు గణేష్, కోటేశ్వరమ్మ, నాయకులు ఖాదర్‌బాషా, ఎస్వీ సురేష్‌రాయల్, తొండమనాటి వెంకటేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, రెడ్డప్పరెడ్డి, తలారి రాజేంద్ర, మహ్మద్‌రఫీ హిందుస్థాని, రమణమ్మ, కోటి, చిరంజీవి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సీపీ విజయానికి మేం సిద్ధం

తిరుపతి కల్చరల్: దేశంలోనే గతంలో ఏ పార్టీ చేపట్టని విధంగా వినూత్న రీతిలో అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆరంభించిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర వైఎస్ఆర్ సీపీ విజయానికి నాంది పలికిందని ఆ పార్టీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1న పది లక్షల మందితో ఆరంభమైన మేం సిద్ధం బస్సు యాత్ర జనవాహిని జోరుతో 24 రోజులపాటు కొనసాగి బుధవారం విజయవంతంగా ముగియడం గర్వకారణమని పేర్కొన్నారు. అశేష ప్రజాదరణతో మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టం చేశారు. తిరుపతి నియోజకవర్గంలతో సైతం వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారం జన సందడితో హోరెత్తుతోందని తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డికి అడుగడుగునా జనం బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి

తిరుపతి లీగల్: తిరుపతిలో ఎర్రచందనం కేసుల విచారణ ప్రత్యేక సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా ఎ.నరసింహమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆ కోర్టుకు ఇన్‌చార్జ్ న్యాయమూర్తిగా ఉన్న తిరుపతి పదో అదనపు జిల్లా జడ్జి రామచంద్రుడు నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు.

జెనోమిక్స్ పరీక్షలలో పురోగతి

తిరుపతి కల్చరల్: సాంకేతికత, జెనోమిక్స్ పరీక్షల లభ్యతలో గణనీయమైన పురోగతి ఉందని, ఇది ప్రెసిషన్ మెడిసిన్ అని పిలవబడే వైద్యానికి వినూత్న విధానానికి దారి తీసిందని పరాస్ క్యాన్సర్ సెంటర్ గుర్గావ్ చైర్మన్ డాక్టర్ రంగరాజు తెలిపారు. స్విమ్స్ సర్జికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో పద్మావతి ఆడిటోరియంలో బుధవారం మోడ్రన్ క్యాన్సర్ మేనేజ్‌మెంట్ మార్చింగ్ విత్ ప్రెసిషన్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ.కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ పాల్గొన్నారు.

నా ప్రతి అడుగూ తిరుపతి అభివృద్ధి కోసమే..



ఎన్నికల ప్రచారంలో కరపత్రాల పంపిణీ

తిరుపతి జీవకోనలో జనవాహిని మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన అభినయ్

- దేశంలోనే ఆదర్శనగరంగా తిరుపతిని తీర్చుదిద్దుతా
- యువతరాన్ని ఆశీర్వదించండి.. తరతరాలు చెప్పుకునేలా అభివృద్ధి చేస్తాం
- జీవకోనలో అభినయ్‌రెడ్డి ప్రచారం

తిరుపతి మంగళం: నా ప్రతి అడుగూ తిరుపతి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమేనని తిరుపతి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. బుధవారం తిరుపతి జీవకోనలో 5 వేల మందికి పైగా జనవాహిని మధ్య ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా స్థానిక ప్రజలు, మహిళలు హారతులు పట్టి నీరాజనం పలికారు. పిల్లలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు సైతం అభినయ్‌తో సెల్ఫీలు దిగడానికి ఎగబడ్డారు. జైజై అభినయ్ నినాదాలతో జీవకోన హోరెత్తింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా సంక్షేమ పథకాలను అందించి ఇతర రాష్ట్రాలకే ఆదర్శంగా నిలిచిన గొప్ప నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ఏకైక నాయకుడు జగనన్న అని కొనియాడారు. రాష్ట్రంలో జగనన్నను, తిరుపతిలో తాను వంటి యువనాయకత్వాన్ని ఆశీర్వదిస్తే తరతరాలు చెప్పుకునేలా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. తిరుపతిని దేశంలోనే ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రెండేళ్లల్లోనే 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లుతోపాటు అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. తమ్ముడు గణేష్, కోటేశ్వరమ్మ, సురేంద్రరెడ్డి, తలారి రాజేంద్ర, రెడ్డప్పరెడ్డి, మహ్మద్‌రఫీ హిందుస్థానీ, రమణమ్మ, కోటి, రమణ, మహబూబ్‌బాషా, చిరంజీవి, పుష్పచౌదరి, ప్రసాద్, కిరణ్, శారద, కవితమ్మ పాల్గొన్నారు.



భూమన అభినయ్‌రెడ్డి అభివాదం



తిరుపతి జీవకోనలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన భూమన అభినయ్‌కి హారతులు పడుతున్న మహిళలు



భూమన అభినయ్‌తో సెల్ఫీలు దిగుతున్న యువత, స్థానిక ప్రజలు

క్లుప్తంగా

మానవత్వం చాటుకున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



తన సిబ్బందితో కలసి క్షతగాత్రులకు ప్రథమ చికిత్సను అందిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చూసి వారికి సపర్యలు చేసి ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి. పోలీసుల వివరాల మేరకు.. మండల పరిధిలోని అగరాల సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. తిరుపతి నుంచి పాకాల వైపు వెళ్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రమాదాన్ని గుర్తించి, వెంటనే తన కారును ఆపారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు సపర్యలు చేశారు. అనంతరం ఆయన 108 సమాచారం అందించి, క్షతగాత్రులను తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నామినేషన్‌కు తరలిరండి

భాకరాపేట: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి కోరారు. బుధవారం చిన్నగొట్టిగల్లులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన వ్యక్తి మన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నాడంటే నియోజకవర్గానికి పండుగ అని అన్నారు. నామినేషన్ పండుగకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. గురువారం ఉదయం 8 గంటలకు చంద్రగిరి నాగాలమ్మ ఆలయానికి చేరుకోవాలని కోరారు.

వైఎస్ఆర్ సీపీలోకి టీడీపీ కుటుంబాలు

- కండువాలు కప్పి స్వాగతించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



గజమాలతో హర్షిత్‌రెడ్డిని సత్కరిస్తున్న గ్రామస్తులు



నూతనంగా పార్టీలో చేరిన వారితో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: మండలంలోని చెన్నుగారిపల్లి దళితవాడకు చెందిన 30 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్ఆర్ సీపీలో చేరాయి. బుధవారం తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు గజమాల వేసి, శాలువాలు కప్పి హర్షిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. భారీగా బాణాసంచా పేల్చుతూ మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాల నడుమ హర్షిత్‌రెడ్డికి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, అందజేసిన సుపరిపాలన నచ్చిందన్నారు. కేవలం అర్హతే ప్రామాణికంగా ఎక్కడా లంచాలు, సిఫార్సులు చేయించే అవకాశం లేకుండా రాష్ట్రాన్ని పరిపాలించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని గ్రామస్తులు కొనియాడారు. చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబం ప్రజలకు చేసిన సేవ మరువలేమని పేర్కొన్నారు. కులం, మతం, పార్టీ అంటూ తేడాలు లేకుండా ప్రజలకు సేవ చేసే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబం చల్లగా ఉండాలని కోరుకున్నారు. కరోనా లాంటి పకృతి విపత్కర పరిస్థితుల్లో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రాణాలు తెగించిన చేసిన మేలు, అందించిన సేవలను గుర్తు చేశారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. చంద్రగిరిలో అత్యధిక మోజారిటీతో మోహిత్‌రెడ్డిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో భాస్కర్, పూర్ణచంద్ర, సతీష్, రాజేష్, ప్రతాప్, యల్లప్ప, మహేష్, సుబ్బరామయ్య, తిరుమల(వెంకట్), కళావతి, ఉషారాణి, చింతామణి, జీవ, నీలవేణి, మంజుల, సోమి, చంద్రమ్మ, సంపూర్ణమ్మ, అశ్విని, కుమార్, రాజేశ్వరి, దినేష్, గాయత్రి, నాగరాజ, లతమ్మ, శిరీష, ఢిల్లీ, హరికృష్ణ, జాహ్నవి, పి.శిరీష, ఉమాదేవి, జయలక్ష్మి, వైఎస్ఆర్ సీపీలో చేరారు. అనంతరం హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళావతి, మాజీ జెడ్పీటీసీ టి.పవన్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు కపిలేశ్వర్‌రెడ్డి, చంటి, దుర్గా, జగదీష్, వెంకేశ్వర్‌రావు, కళ్యాణ్‌కుమార్, శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్యలో క్రీడా దినోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎస్వీయూ రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్, తిరుపతి ఎన్‌సీసీ రెజిమెంట్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రకాష్‌కుమార్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మట్లాడుతూ బీటెక్ విద్యార్థులు సైన్యం, వైమానిక, నౌకాదళం వంటి దేశ రక్షణ సేవలలో ఆఫీసర్ కెరీర్‌ను ఒక ఛాయిస్‌గా ఎంపిక చేసుకోవాలని తెలిపారు. అన్నమాచార్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ గంగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని, ఆ దుదాం ఆంధ్రా పోటీలలో శ్రీలేఖ అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో పాల్గొని ప్రతిభ చూపడం అభినందనీయమన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ నాదమునిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో టెక్నో కల్చరల్ ఫెస్ట్



కళాశాల కల్చరల్ ఫెస్ట్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని ఎస్వీసీఈ కళాశాలలో గత రెండు రోజులుగా స్పార్క్–2024 పేరుతో జరుగుతున్న నేషనల్ టెక్నో కల్చరల్ ఫెస్ట్ బుధవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఇన్ఫ్యాంట్ ఇంజినీర్స్ లిమిటెడ్ ఎండీ డాక్టర్ ఎస్.రాజశేఖరన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న రంగంలో రాణించాలంటే శ్రమను ఆయుధంగా చేసుకోవాలని సూచించారు. ఫెస్ట్ సందర్భంగా విద్యార్థులు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన అవుట్ గోయింగ్ విద్యార్థులకు అవార్డులను అందజేశారు. కళాశాల చైర్మన్ గంగిరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సుధాకర్‌రెడ్డి, కళాశాల వైస్ చైర్మన్ ఏ ప్రకాష్, సెక్రటరీ ఎ.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

28న ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరణ

తిరుపతి కల్చరల్: శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం, పంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మకర్తల పాలక మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ ఎంఆర్ పల్లి సర్కిల్ వద్దనున్న సీతమ్మనగర్‌లో అమ్మవారి ఆలయ నిర్మాణంతో పాటు వివిధ కార్యక్రమాలకు భూమి పూజ చేపడుతున్నట్లు పాలక మండలి చైర్మన్ పామిడి సత్యనారాయణ శెట్టి తెలిపారు. బుధవారం సాయంత్రం కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఆలయ భూమి పూజ ఆహ్వాన పత్రికలను ఆయన పాలక మండలి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. పాలక మండలి కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు, కోశాధికారి శిరీషమంజునాథ్, నామా వరదరాజులు, కోటా రవి చంద్రశేఖర్, కొండూరి మహేష్, పొట్టి లక్ష్మణ్, రాణెమ్మ, సాయిప్రకాష్, రాజ్‌కుమార్, గంటుటూరి రమేష్, రామ్మూర్తి, శ్రీధర్, సురేష్, హిమకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ



సర్టిఫికెట్లు అందజేస్తున్న సినీ నటుడు సుమన్

తిరుపతి కల్చరల్: శారీరక దృఢత్వానికి, ఆరోగ్యం, ఆత్మరక్షణకు చక్కటి దిక్సూచి కరాటే అని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యతోపాటు కరాటే నేర్పించి వారిని మనోస్థైర్యం కలిగిన ఆరోగ్యవంతులుగా తీర్చిద్దాలని ప్రముఖ సినీ నటుడు సుమన్ పిలుపు నిచ్చారు. ప్రపంచ కరాటే ఫెడరేషన్ 4వ డాన్ బ్లాక్ బెల్టర్ ఎండీ.జాజుద్దీన్ బాబు ఆధ్వర్యంలో పద్మావతి పురంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిరా చోటో కాన్ ఇన్ ఇండియా కరాటే శిక్షణా కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. కరాటే శిక్షణా కేంద్రం సభ్యుడు ఎం.కుమార్ షణ్ముగం, డాక్టర్ నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

జెనోమిక్స్ పరీక్షలలో పురోగతి



అతిథిని సత్కరిస్తున్న స్విమ్స్ డైరెక్టర్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతులు

తిరుపతి కల్చరల్: సాంకేతికత, జెనోమిక్స్ పరీక్షల లభ్యతలో గణనీయమైన పురోగతి ఉందని, ఇది ప్రెసిషన్ మెడిసిన్ అని పిలవబడే వైద్యానికి వినూత్న విధానానికి దారి తీసిందని పరాస్ క్యాన్సర్ సెంటర్ గుర్గావ్ చైర్మన్ డాక్టర్ రంగరాజు తెలిపారు. స్విమ్స్ సర్జికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో పద్మావతి ఆడిటోరియంలో బుధవారం మోడ్రన్ క్యాన్సర్ మేనేజ్‌మెంట్ మార్ఫింగ్ విత్ ప్రెసిషన్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కుమార్, సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్ర, డాక్టర్ మణిలాల్, డాక్టర్ నగేష్, మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ భార్గవి, డాక్టర్ ప్రాణబందుదాస్, అన్ని విభాగాల వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి

తిరుపతి లీగల్: తిరుపతిలో రాష్ట్ర ఎర్రచందనం కేసుల విచారణ ప్రత్యేక సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా ఎ.నరసింహమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆ కోర్టుకు ఇన్‌చార్జ్ న్యాయమూర్తిగా ఉన్న తిరుపతి పదో అదనపు జిల్లా జడ్జి రామచంద్రుడు నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు. జడ్జి నరసింహమూర్తి కృష్ణాజిల్లా మచిలీపట్నం పదో అదనపు జిల్లా జడ్జిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై తిరుపతికి వచ్చారు.